క్లుప్తంగా

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



మరిపెడ రూరల్: మరిపెడ మండలం ఎల్లంపేట హైస్కూల్‌కు చెందిన గుడిసె శ్రీనిత జాతీయ స్థాయి తైక్వాండో ఎస్‌జీఎఫ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం బి.భాస్కర్‌రావు శుక్రవారం తెలిపారు. శ్రీనితను కోచ్ కల్లెపల్లి రమేశ్, వ్యాయామ ఉపాధ్యాయుడు రాంబాబు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ విజయ్‌కుమారి ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు.

అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే



మహబూబాబాద్ రూరల్: మానుకోట అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు శంతన్ రామరాజు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డితో ఉన్న ఎమ్మెల్యే మురళీనాయక్ చిత్రపటాన్ని శుక్రవారం ఎమ్మెల్యేకు శంతన్ రామరాజు బహూకరించాడు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య, కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్, నాయకులు వెంకట్ రెడ్డి, సాయికిరణ్ నేత, వీరన్న పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి



తొర్రూరు: గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు అధైర్య పడవద్దని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి కోరారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం నాయకులు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకు అందించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు గూడెల్లి యాకయ్య, బండి దేవేందర్, కుమారస్వామి, సతీష్, కృష్ణంరాజు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు గుడిసె దగ్ధం

తొర్రూరు రూరల్: ప్రమాదవశాత్తు ఓ పూరిల్లు దగ్ధమైన సంఘటన మండలంలోని వెలికట్ట గ్రామంలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన మన్నెం పద్మయ్యకు చెందిన పూరిల్లు ప్రమాదవశాత్తు నిప్పు అంటుకోవడంతో ఇంటి వాసాలతోపాటు ఇంట్లో ఉన్న నిత్యావసర సరుకులు, దుస్తులు మంటల్లో కాలిపోయాయి. ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ఘటన స్థలాన్ని పరిశీలించి, బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

వెంకన్న పవళింపుసేవ



గార్ల: వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని గార్లలోని వేంటేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన ఊయలలో పడుకోబెట్టి పవళింపుసేవను అర్చకుడు ఘనంగా నిర్వహించారు.

రోడ్డు పునరుద్ధరణ



సాక్షి ఎఫెక్ట్..

చిన్నగూడూరు: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని జయ్యారం రామసముద్రం చెరువు ఆయకట్టు తెగిపోయి రోడ్డు కొట్టుకుపోయింది. ఈ నెల 19న 'సాక్షి' దినపత్రికలో 'రోడ్డుకు కోత.. ప్రజలకు వెత' శీర్షికన ప్రచురితమైన కథనానికి ప్రజాప్రతినిధులు స్పందించారు. శుక్రవారం ట్రాక్టర్లతో మొరం పోసి రోడ్డుకు మరమ్మతులు చేశారు.

సమస్యలు పరిష్కరించుకోవాలి

నెల్లికుదురు: గ్రామ పంచాయతీ కార్యాలయాలల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఏ సమస్య వచ్చిన మనమే పరిష్కరించుకోవాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ (సీఐటీయూ) జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లం ఎల్లయ్య అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. అనంతరం గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ మండల మహిళా కమిటీని ఏకగ్రీవంగా నియమించినట్లు తెలిపారు. మండల కన్వీనర్‌గా హెచ్ భవాని, కోకన్వీనర్‌గా ఏర్పుల విజయ, సహాయ కార్యదర్శిగా చెడుపాక ఉపేంద్రను ఎన్నుకున్నారు.

'స్థానిక' ఎన్నికలకు సిద్ధం కావాలి

● ఎమ్మెల్యే రాంచంద్రునాయక్



కురవి: కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్



చిన్నగూడూరు: పచ్చజెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కురవి: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు, నాయకులు సన్నద్ధం కావాలని, రెండు నెలలు కష్టపడాలని, కష్టపడ్డ వారిని కాపాడుకుంటానని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్ అన్నారు. శుక్రవారం కురవి ఎంపీడీఓ కార్యాలయంలో కురవి 39 మంది, సీరోలు 13మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వీరబాబు, తహసీల్దార్లు సునీల్‌రెడ్డి, శారద పాల్గొన్నారు. కాగా అనంతరం రైతువేదికలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వరదలకు నష్టపోయిన అందరికి పరిహారం అందుతుందన్నారు. జనవరిలో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తాయని తెలిపారు. మన పార్టీలో ఉండి నష్టం చేస్తే రెడ్యానాయక్‌కు పని చేసినట్లేనన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం, కొర్పు రవీందర్ రెడ్డి, కాలం రవీందర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, పెండ్లి రఘువీర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, గొల్లపల్లి రజనీకాంత్, గార్లపాటి వెంకటరెడ్డి, రాజేందర్‌కుమార్ పాల్గొన్నారు.

డోర్నకల్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం 19 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం, డీటీ వీరన్న, ఎంపీడీఓ శ్రీనివాస నాయక్, జిల్లా అధ్యక్షుడు భరత్‌చంద్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, మండల అధ్యక్షుడు జగదీష్‌నాయక్, సుమేర్‌చంద్‌జైన్ పాల్గొన్నారు.

చిన్నగూడూరు: పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పని చేసి ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రభుత్వ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మీ, సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జయ్యారం గ్రామంలో జయ్యారం నుంచి మహబూబాబాద్ బస్సు సౌకర్యాన్ని పచ్చజెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రామారావు, తహసీల్దార్ మహబూబ్ అలీ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కమలాకర్, మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతోనే అవస్థలు

మరిపెడ: అధికారుల నిర్లక్ష్యంతోనే నాసిరకం మొరం పోశారని ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. మరిపెడ మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. అనంతరం మాకుల తండాలోని పాఠశాల విద్యార్థులకు పలకలు, బ్యాగులు, ప్లేట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రఘువీరారెడ్డి, జిల్లా నాయకులు యుగేందర్‌రెడ్డి, షేక్ తాజుద్దీన్, వీసారపు శ్రీపాల్‌రెడ్డి, రమేష్, రవి పాల్గొన్నారు.

పేదలకు అండగా ప్రభుత్వం

● ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్



మహబూబాబాద్ రూరల్: చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు శుక్రవారం ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బీఆర్‌ఎస్ నాయకులు భ్రష్టుపట్టించారని దుయ్యబట్టారు. కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తను, నాయకుడిని గుండెల్లో పెట్టి చూసుకుంటానని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా ఏంటో చూపించాలని పిలుపునిచ్చారు. నవంబరు 1 నుంచి 8వరకు బీఆర్‌ఎస్ నేతల భూకబ్జాలు, అరాచకాలను బయటపెడతారని, అక్రమాలకు పాల్పడినవారిని అరెస్టు కూడా చేస్తామని ఇటీవల అధిష్టానం చెప్పిందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య, మండల అధ్యక్షులు మిట్టకంటి రాంరెడ్డి, వార్డుల కౌన్సిలర్లు పోతరాజు రాజు, భూక్య శ్రీనివాస్, నాయకులు ఎండి.ఖలీల్, నీరుటి లక్ష్మీనారాయణ, చలమల్ల నారాయణ, ఎడ్ల రమేశ్ పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి

మహబూబాబాద్ అర్బన్: విద్యార్థులు విద్యతోపాటు పలు క్రీడల్లో రాణించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. మానుకోట మున్సిపల్ పరిధిలోని ఈదులపూసపల్లి ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం వినయ్‌గౌడ్ అందించిన క్రీడా దుస్తులను విద్యార్థులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. 10లో ఉత్తమ మార్కులు సాధించిన వారికి రూ. 5వేల నుంచి రూ.3వేల వరకు నగదు ప్రోత్సాహకం అందిస్తామని కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యేను పాఠశాల బృందం సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పూజారి వీరయ్య, కౌన్సిలర్ వెన్నం లక్ష్మారెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగం మార్చడానికి బీజేపీ కుట్ర



సభలో మాట్లాడుతున్న నాగయ్య

గార్ల: బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న దుర్మార్గమైన ఫాసిస్ట్ మతోన్మాద విధానాలపై కమ్యూనిస్టు శ్రేణులు పోరాటాలు నిర్వహించాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు జి.నాగయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం గార్ల వర్తకసంఘం భవనంలో జరిగిన సీపీఎం 9వ మండల మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత పార్టీ జెండాను సీపీఎం నాయకుడు అంబటి వీరస్వామి పార్టీ జెండాను ఆవిష్కరించగా, పార్టీ నాయకులు గార్ల పురవీధుల్లో భారీ ప్రదర్శన నిర్వహించారు. రాజ్యాంగ హక్కులను హరిస్తూ, చట్టాలను మారుస్తూ, క్రిమినల్ చట్టాలను తీసుకొచ్చి రాజ్యాంగాన్నే మార్చేయడానికి బీజేపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎర్రజెండా కమ్యూనిస్టు పార్టీల పని అయిపోయిందని కార్పోరేట్ మీడియా తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని ఆయన హెచ్చరించారు. మహాసభలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు సోమయ్య, జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్, పార్టీ మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాసరావు, రాజారావు, అలువాల సత్యవతి, ఇమ్మడి గోవింద్, జిల్లా నాయకులు శెట్టి వెంకన్న, ఆకుల రాజు, వీరన్న, కవిత, హరి, నరసింహారావు, ఈశ్వర్‌లింగం పాల్గొన్నారు.

హామీల అమలు కోసం పోరాడుదాం..

గూడూరు: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల అమలు కోసం ప్రజల పక్షాన పోరాడుదామని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన 48గంటల ఉపవాస దీక్షను శుక్రవారం ఆయన విరమించారు. కార్యక్రమంలో నాయకులు సురేందర్, సంపత్‌రావు, కిషన్, కతార్ సింగ్, వీరన్న, వెంకన్న పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

కేసముద్రం: మండలంలోని సబ్‌స్టేషన్‌తండా సమీపంలోని ప్రధాన రహదారిపై ఎస్సై మురళీధర్ రాజు ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం పలు వాహనాలను తనిఖీ చేశారు.

భూముల సర్వే

డోర్నకల్: పట్టణ సమీపంలోని బందంకుంటకు సంబంధించిన భూముల విస్తీర్ణంపై ఇరిగేషన్ అధికారుల సర్వే శుక్రవారం కొనసాగింది. నక్షా ప్రకారం కుంట కట్టకు చెందిన పాత అలుగును గుర్తించి జేసీబీ యంత్రంతో తెరిచారు. ఇరిగేషన్ శాఖ డీఈ భద్రు, ఏఈ హార్దిక, సర్వేయర్ వెంకన్న సర్వే చేశారు.

స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి



మహబూబాబాద్: తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థులు

మహబూబాబాద్: పెండింగ్ స్కాలర్ షిప్‌లను విడుదల చేసి, వెంటనే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కన్వీనర్, కోకన్వీనర్ పి.మధు, గుగులోత్ సూర్య ప్రకాశ్ డిమాండ్ చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ భగవాన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాకేశ్, రంజిత్, చరణ్, వినయ్, మహేష్, గణేశ్ పాల్గొన్నారు.

కేసముద్రంలో..

కేసముద్రం: పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలంటూ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట ఎస్‌ఎఫ్‌ఐ అనుబంధ కళాశాల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు చరణ్, అరుణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

చెరువు మరమ్మతు పనులు ప్రారంభం



చెరువు పనులు ప్రారంభిస్తున్న డీఈ వినయ్

దంతాలపల్లి: ఇటీవల కురిసిన భారీవర్షాల కారణంగా వచ్చిన వరదలకు మండలంలో దెబ్బతిన్న నాలుగు చెరువు కట్టల మరమ్మతు పనులు శుక్రవారం అధికారులు ప్రారంభించారు. ఎస్సారెస్పీ డీఈ వినయ్ మాట్లాడుతూ.. మండలంలో వరదల కారణంగా దెబ్బతిన్న రేపోణి ఊరచెరువు మరమ్మతుకు రూ.లక్ష30వేలు, ఆగపేట హనుమంతుని చెరువు రూ.లక్ష 98వేలు, గున్నెపల్లి రామసముద్రం చెరువుకు రూ.7లక్షల 50వేలు, దాట్ల కోమిటికుంటకు రూ.7లక్షల 98వేల నిధులు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బట్టునాయక్, మాజీ సర్పంచ్ కొత్త కొమురవెల్లి, మాజీ ఎంపీటీసీ వెంకట్రాములు పాల్గొన్నారు.

గ్రామగ్రామాన ఉత్సవాలు నిర్వహించాలి



మాట్లాడుతున్న శ్రీనివాస్‌రావు

మహబూబాబాద్ అర్బన్: సీపీఐ ఆవిర్భవించి 100సంవత్సరాలు అయిన సందర్భంగా దేశ వ్యాప్తంగా వాడవాడల, గ్రామగ్రామాన ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాస్‌రావు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో సీపీఐ పార్టీ సత్తా చాటాలని, భవిష్యత్ కమ్యూనిస్టులదేన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ్‌సారథిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అజయ్‌సారథిరెడ్డి, నల్లు సుధాకర్‌రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్, వరిపెల్లి వెంకన్న, పెరుగు కుమార్ పాల్గొన్నారు.

మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలి



బయ్యారం: అవగాహన కల్పిస్తున్న నాయకులు

బయ్యారం/గూడూరు: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూ తరఫున పోటీ చేస్తున్న శ్రీపాల్‌రెడ్డిని గెలిపించాలని సంఘం జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని పలు పాఠశాలల్లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్‌రెడ్డి, యద్దనపూడి గాయత్రి, మోహన్, రమేశ్, పృథ్వీరాజు, సునీత పాల్గొన్నారు.

డోర్నకల్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ఎజెండాగా పీఆర్టీయూ పని చేస్తుందని పీఆర్టీయూ జిల్లా కార్యదర్శి చాగర్లమూడి శ్రీధర్ తెలిపారు. శుక్రవారం కన్నెగుండ్ల, ముల్కలపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లలో పీఆర్టీయూ నాయకులు పర్యటించి శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షుడు డి.ప్రభుదాస్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రుక్మాంగధరరావు, వినోద్‌కుమార్, రమేశ్, శీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

వేలం పాడకుండానే వాహనం అమ్ముకున్నారు..

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో వేలంపాట పాడకుండానే వాహనం అమ్ముకున్నారని ఆరోపిస్తూ లంబాడీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమానాయక్ మాట్లాడారు. వేలంపాటలో పెద్ద కుంభకోణం జరుగుతుందని, తక్షణమే గురువారం వేలంపాట పాడిన వాహనాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశాడు. కార్యక్రమంలో సంఘం నేతలు మంగిలాల్, సోమ్లా నాయక్, సుమన్ నాయక్, తరుణ్ నాయక్, కృష్ణ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్..

సైబర్ క్రైం కేసు నమోదు

నర్సింహులపేట: మండలంలోని పడమటిగూడెం గ్రామానికి చెందిన అక్కిరెడ్డి వేణు ఫిర్యాదుతో సైబర్ క్రైం కేసు నమోదు అయినట్లు ఎస్సై మాలోతు సురేష్ తెలిపాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. పడమటిగూడెంకు చెందిన వేణు హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. అతడికి టెలిగ్రాంలో ఓ కంపెనీకి సంబంధించిన లింక్ రావడంతో ఓపెన్ చేశాడు. కంపెనీలో పెట్టుబడులు పెడితే లాభాలు వస్తాయని ఆశ చూపడంతో రూ.7,69,360 పెట్టుబడి పెట్టి మోసపోయాడు. విషయం తెలుసుకొని సైబర్ క్రైంకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయడంతో అకౌంట్‌లో ఉన్న రూ.లక్ష హోల్డ్‌లో పెట్టగలిగారు. బాధిడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

యువకుడిపై..

డోర్నకల్: రోడ్డు ప్రమాదానికి కారకుడైన యువకుడిపై కేసు నమోదు చేసినట్లు డోర్నకల్ ఎస్సై గడ్డం ఉమ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఈనెల 18న పాత డోర్నకల్‌కు చెందిన కొండయ్య ద్విచక్రవాహనంపై వెళ్తుండగా రోహిత్ అనే యువకుడు మరో ద్విచక్ర వాహనంపై వచ్చి ఢీకొట్టడంతో కొండయ్యకు గాయాలయ్యాయి. కొండయ్య కూతురు జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రోహిత్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఒకరి అరెస్ట్

నెల్లికుదురు: తహసీల్దార్‌పై దురుసుగా ప్రవర్తించిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని బ్రాహ్మణకొత్తపల్లి గ్రామ పరిధిలోని ఆకేరు వాగులో నుంచి యాకయ్య తన ట్రాక్టర్‌తో అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు తెలిపారు. ఇసుక ట్రాక్టర్‌ను అడ్డుకున్న తహసీల్దార్ కోడిచింతల రాజుతో యాకయ్య అమర్యాదంగా ప్రవర్తించగా, తహసీల్దార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించినట్లు ఎస్సై తెలిపారు.

సంక్షిప్త సమాచారం

విజయవంతం చేయాలి

పెద్దవంగర: పాలకుర్తి నియోజక కేంద్రంలో నేడు చేపట్టనున్న గిరిజన సదస్సును విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య, రామచంద్రయ్య శర్మ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో మండల గిరిజన నాయకులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సంజయ్, సుధీర్, రాజేందర్ నాయక్, పటేల్ నాయక్ పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాలపై అవగాహన అవసరం

పెద్దవంగర: విద్యుత్ ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని విద్యుత్ శాఖ తొర్రూరు డీఈఈ మధుసూదన్, ఏఈ రమేష్ బాబు సూచించారు. శుక్రవారం మండలంలోని వడ్డెకొత్తపల్లి పరిధిలోని బొత్తల తండాలో విద్యుత్ అధికారులు పొలంబాట కార్యక్రమం చేపట్టారు.

భూసారాన్ని పెంచుకోవాలి

కొత్తగూడ: సహజ పద్ధతుల ద్వారా భూసారాన్ని పెంచుకోవాలని కేవీకే వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ మాలతీ అన్నారు. మండలంలోని సాధిరెడ్డిపల్లి రైతువేదికలో ఫ్యాక్ట్ కంపెనీ వారు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఉదయ్, విష్ణువర్దన్, పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలి

తొర్రూరు: సోషల్ మీడియాలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుపైన అసత్య ప్రచారం చేస్తున్న ఆన్‌లైన్ పత్రికలపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, రాజు, ప్రమోద్, శ్రీనివాస్, ప్రదీప్‌రెడ్డి పాల్గొన్నారు.

మరమ్మతులు చేపట్టాలి

మరిపెడ రూరల్: మండలంలోని గుండెపుడి –బుర్హాన్‌పురం గ్రామల మధ్య గుంతలమయంగా ఉన్న ప్రధాన రహదారికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని సీపీఎం గుండెపుడి గ్రామ కార్యదర్శి గుండాగాని మధుసూదన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. ఈమేరకు గుంత వద్ద సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్, షేక్ షరీఫ్, నివాస్‌రెడ్డి, రమేశ్, సురేష్ పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

తొర్రూరు రూరల్: ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వచ్చే నెల 5న హైదరాబాద్‌లో చేపట్టిన మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టీయూసీఐ) జిల్లా అధ్యక్షుడు కొత్తపెల్లి రవి పిలుపునిచ్చారు. శుక్రవారం ధర్నా పోస్టర్లను ఆవిష్కరించారు.

న్యూట్రిషన్ ఫుడ్ పంపిణీ

మహబూబాబాద్ అర్బన్: శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ కంటి దవాఖాన ఆధ్వర్యంలో మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ముత్యాలమ్మగూడెం ట్రైబల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్ విద్యార్థినులకు న్యూట్రిషన్ ఫుడ్ కిట్లను శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాంకుడోత్ రమేశ్ పవార్, భూక్యా భరత్ పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

నెల్లికుదురు: పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం అందరి బాధ్యత అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో రమేశ్, వీరన్న, అధ్యాపకులు అనిల్ కుమార్ పాల్గొన్నారు.

వైద్యసిబ్బంది కృషి చేయాలి

గార్ల: క్షయ(టీబీ) వ్యాధి నిర్మూలనకు గ్రామాల్లో వైద్యసిబ్బంది కృషి చేయాలని ప్రభుత్వ వైద్యాధికారి రాజ్‌కుమార్ జాదవ్ సూచించారు. శుక్రవారం ముల్కనూరు పీహెచ్‌సీలో తరచుగా దగ్గుతో బాధపడుతున్న 40మంది నుంచి తెమడ సేకరించి మహబూబాబాద్ ల్యాబ్‌కు పంపించారు.

ప్రవేశాలకు ఎంపిక



మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని గిరిజన భవనంలో గిరిజన విద్యార్థులకు ఉపాధి, శిక్షణ అడ్వాన్స్డ్ టెక్నాలజీ ప్రవేశాల ఎంపిక శుక్రవారం ఐటీడీఏ ఆధ్వర్యంలో తూతూమంత్రంగా సాగింది. సరైన అవగాహన కల్పించకపోవడంతో అనుకున్న రీతిలో విద్యార్థులు హాజరు కాలేదు. సుమారు 60మంది విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఐటీడీఏ జేడీఎం కొండల్‌రావు, జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపాల్ బలరాం నాయక్, ప్రిన్సిపాల్ తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన

తొర్రూరు రూరల్: ఎయిడ్స్‌పై అవగాహన ఉండాలని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ స్టేట్ ప్రతినిధి స్వామి కోరారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో యూత్ ఆధ్వర్యంలో కళాకారులు ఆటపాటలతో ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్వామి, శాంత రాజ్, కేవీ రెడ్డి, యాకేందర్ పాల్గొన్నారు.

మెనూ ప్రకారం అందించాలి

నెల్లికుదురు: మండల కేంద్రంతోపాటు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలల్లో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేక అధికారి జినుగు మరియన్న అన్నారు. శుక్రవారం ఆయన పాఠశాలలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉపేందర్‌రావు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

చిన్నగూడూరు: రైతుల పంటలన్నింటికీ ప్రభుత్వమే కనీస మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా నాయకుడు కామ్రేడ్ పల్లెల పాపారావు అన్నారు. సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రైతు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, వెంకన్న, గౌస్, రాజయ్య, రామ్మూర్తి పాల్గొన్నారు.

ప్రయోగాలపై అవగాహన

మహబూబాబాద్ అర్బన్: జంతు, వృక్ష, భౌతిక, రసాయన శాస్త్రల ప్రయోగాలపై విద్యార్థులకు అవగాహన కల్పించామని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.లక్ష్మణ్‌నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని నూకల రామచంద్రరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను శుక్రవారం కేంద్రియ విద్యాలయం విద్యార్థులు సందర్శించారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, అనిల్ కుమార్, అహ్మద్, అన్నపూర్ణ, వినోద్, హతిరామ్ పాల్గొన్నారు.

11 కేవీ విద్యుత్ లైన్ ఏర్పాటు

కురవి: మండలంలోని బలపాల శివారు లింగ్యా తండాలో కొత్తగా 11కేవీ విద్యుత్ లైన్ ఏర్పాటు చేసినట్లు శుక్రవారం విద్యుత్ శాఖ డీఈ విజయ్ తెలిపారు. కార్యక్రమంలో ఏఈ శారద, సబ్ ఇంజనీర్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

27న పీడీఎస్‌యూ స్వర్ణోత్సవ సభ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

మహబూబాబాద్ అర్బన్: ఈనెల 27న ఖిలా వరంగల్‌లో జరగనున్న పీడీఎస్‌యూ 50 వసంతాల స్వర్ణోత్సవ సభను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు పైండ్ల యాకయ్య పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయ ప్రాంగణంలో నాయకులు శుక్రవారం 50వసంతాల స్వర్ణోత్సవ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌతం, నాయకులు గణేష్, చరణ్, దేవేందర్, జశ్వంత్, నితిన్, అభిలాష్ పాల్గొన్నారు.